ప్రజాపక్షం
PRAJAPAKSHAM
స్తంభాద్రి భద్రాద్రి
సోమవారం | 20 | మే | 2024
పేజీలు 7

# నేడు ఉమ్మడి జిల్లాలో కేటిఆర్ పర్యటన

**మూడు చోట్ల సమావేశాలు**



**ప్రజాపక్షం/ ఖమ్మం :** బిఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షులు కేటి రామారావు ఈనెల 20న సోమవారం ఉమ్మడి ఖమ్మంజిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు ఇల్లందు చేరుకుని ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టభద్రుల ఓటర్ల సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సమావేశం సింగరేణి జెకె గ్రౌండ్స్‌లో జరగనుంది. బిఆర్ఎస్ బలపర్చిన పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి రాకేష్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ జరిగే సమావేశంలో ఆయన పాల్గొన నున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు కొత్తగూడెం క్లబ్‌లో జరిగే పట్టభద్రుల ఓటర్ల సమావేశంలో పాల్గొంటారు. నాలుగు గంటలకు ఖమ్మం ఎస్‌బిఐటి కళాశాలలో జరిగే సమావేశంలో కేటిఆర్ పాల్గొననున్నారు. కేటిఆర్ తో పాటు ఎంపిలు వద్దిరాజు రవిచంద్ర, నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి పాల్గొననున్నారు.

## నా గెలుపులో కమ్యూనిస్టుల..
# సహకారం మరువలేనిది



- పాలేరు నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనే వచ్చా..
- రాజకీయాలకతీతంగా ప్రజలందరికీ లబ్ధి చేకూరుస్తా
- ప్రజలచెంతకే మీ శీనన్న కార్యక్రమంలో మంత్రి పొంగులేటి

**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** నా గెలుపులో కమ్యూనిస్టుల సహకారం మరువలనిదని రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఖమ్మం రూరల్ మండలం లోని రెడ్డిపల్లి(మారెమ్మతల్లిగుడి), పల్లెగూడెం, పోలెపల్లి, గోళ్ళపాడు, తీర్థాల, మద్దివారిగూడెం, పోలిశెట్టిగూడెం, మంగళగూడెం, గుండాల తండా, తనగంపాడు, గూడూరుపాడు, యం.వెంకటాయపాలెం, కాచిరాజుగూడెం, కస్నాతండా, రేగులతండా, ఆరెకోడుతండా, చింతపల్లి, ఆరెకోడు, ముత్తగూడెం గ్రామాలలో ప్రజలచెంతకే మీ శీనన్న కార్యక్రమం పేరుతో విస్తృతస్థాయిలో పర్యటించారు. తొలుత మారెమ్మగుడిలో ప్రత్యేక పూజలు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో కలిసి చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో

మిగతా 2లో..

# ప్రజల పక్షాన పోరాడేది ఎర్ర జెండానే..



- ప్రజా సంక్షేమం కోసం నిరంతర పోరాటం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని
- సిపిఐలో పలువురి చేరిక

**ప్రజాపక్షం/ ఖమ్మం :** ప్రజల పక్షాన నికరంగా నిలబడి పోరాడేది నిస్వార్థంతో ప్రజల కోసం పని చేసేది ఎర్ర జెండా మాత్రమేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఎర్ర జెండా నీడలో బహుముఖ పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని మరిన్ని సంక్షేమ కార్యక్రమాల అమలుకు పోరాడాలని ఆయన కోరారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మిదేవిపల్లి మండలం రేగళ్ల ఉమ్మడి గ్రామ పంచాయితీ పరిధిలో పలువురు సిపిఐలో చేరారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ పాలకులు ప్రజలను విస్మరించి పాలన సాగిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరించిన ఏ ప్రభుత్వం మనుగడ సాగించలేదని ఆయన తెలిపారు. కేంద్రంలో బిజెపి అత్యంత ప్రమాదకరంగా వ్యవహరిస్తూ దేశానికే ముప్పు తెచ్చి పెడుతుందని ఆయన ఆరోపించారు. అధికారం కోసం మోడీ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని అసంబద్ధ ఆరోపణలు చేస్తూ ప్రజలను వంచించే ప్రయత్నంలో ఉన్నారని సాంబశివరావు తెలిపారు. సమాజాన్ని చైతన్యం చేస్తూ ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం పోరాటాలు చేయాలని ఆయన కోరారు. కమ్యూనిస్టు పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో లక్ష్మిదేవి పల్లి మండలంలో సిపిఐ సత్తా చాటాలని అందుకు అనుగుణంగా కార్యాచరణ ప్రారంభించాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. పార్టీలో చేరిన వారిని కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్‌పాషా పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. రాంబాబు ఆధ్వర్యంలో రేగళ్ల ఉమ్మడి గ్రామ పంచాయితీకి చెందిన మలకం కృష్ణయ్య, రాంబాబు, శ్రావణ్‌కుమార్, కళ్యాణ్, వినోద్, బిక్షపతి, ముక్కెర లక్ష్మయ్య, అశోక్, బొమ్మ ప్రసాద్, యాకూబ్, రవి తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో సిపిఐ చేరారు.

## కామ్రేడ్ అంటే..
# ముందుకు సాగేవాడు

- మతతత్వ పార్టీలను అడ్డుకునేది విప్లవ పార్టీలే
- లౌకికవాదం పై విషం చిమ్ముతున్న మోడీ
- సిపిఎం కార్యాలయాన్ని ప్రారంభించిన శైలజ టీచర్




**ప్రజాపక్షం/ఖమ్మం :** కామ్రేడ్ అంటే ముందుకు సాగే వాడని విపత్కర పరిస్థితుల్లోను వెనకాడుగు వేయడని జీవితంలో ప్రతి ఒక్కరూ కామ్రేడ్‌లా బతకాలని కేరళ మాజీ ఆరోగ్య శాఖ మంత్రి సిపిఎం పార్లమెంటు అభ్యర్థి శైలజ టీచర్ తెలిపారు. ఈదేశంలో మతతత్వ పార్టీలను ఎదుర్కొనే సత్తా విప్లవ పార్టీలకు మాత్రమే ఉందని ఆమె తెలిపారు. ఆదివారం ఖమ్మంలోని ఖానాపురం హవేలీ సిపిఎం

మిగతా 2లో..

# పల్లెల్లో కానరాని పాడి గేదెలు..!

- నానాటికీ తగ్గుతున్న పశువుల సంఖ్య
- నాడు వందల్లో.. నేడు పదుల్లో..
- అటకెక్కిన పశుక్రాంతి పథకం
- పాడి రైతులకు ప్రోత్సాహం కరువు
- ఆర్థికంగా చితికి పోతున్న పాడిరైతులు



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ఒకప్పుడు పాడిగేదెలతో కళకళ్లాడిన పల్లెలు నేడు వట్టిపోయి కనిపిస్తున్నాయి. వందల సంఖ్యలో ఉండే గేదలు ఇప్పుడు పదుల సంఖ్యకు చేరుకోవడం విచారించదగ్గ విషయం. ప్రతీ పల్లెల్లో వ్యవసాయానికి అనుబంధంగా రైతులు పాడి పశువుల పెంపకం చేసేవారు. దాని ద్వారా వారికి అదనపు ఆదాయం సమకూరేది. పిల్లల చదువుల కోసం పట్టణాలకు వలసవచ్చిన వారు సైతం శివారు ప్రాంతాల్లో నివాసాలు ఏర్పాటు చేసుకుని గేదెల పెంపకం సైతం చేసేవారు. పాడి పశువుల పంపెకం ద్వారా పునరుత్పత్తితో సమకూరిన పశువుల అమ్మకం ఆర్థిక లాభాలు చేకూరేవి. మరో ప్రక్క స్వచ్ఛమైన పాలు, పెరుగు, నెయ్యి వంటివి లభించేవి. మరో ప్రక్క వ్యవసాయ సీజనల్లో పశువుల పేడ భూముల సారవంతానికి వినియోగించే వారు. ఒకప్పుడు పల్లెల్లో చూసే ప్రతీ ఇంట్లో వ్యవసాయానికి పనికొచ్చే ఎద్దులతో పాటు ఆవులు, గేదెలు దర్శమిచ్చేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. దీంతో స్వచ్ఛమైన పాలు, పాలపదార్థాలు లేకుండా పోవడమే కాకుండా పంటలకు పాడిపశువుల ఎరువు కొరత ఏర్పడింది. వెరసి భూసారానికి కూడా రైతులు ప్రస్తుతం క్రిమిసంహారక రసాయన ఎరువులు, పురుగు మందులు వాడాల్సి వస్తోంది.

**అటకెక్కిన పశుక్రాంతి పథకం...**

ఉమ్మడి రాష్ట్రంలో పశుక్రాంతి పథకం అటకెక్కింది. రైతలు జీవనోపాధిని మెరుగు పరిచేందుకు అప్పటి పాలక ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. దీని ద్వారా పాడిపశువుల కొనుగోలుకు సబ్సిడిపై రుణాలు అందించే వారు. ఈ పథకంద్వారా పశువులను కొనుగోలు చేసిన వారు ఆర్థికాభివృద్ధి సాధించారు. కానీ గత ప్రభుత్వం హయాం నుండి ఈ పథకం

మిగతా 2లో..

# నా గెలుపులో కమ్యూనిస్టుల సహకారం మరువలేనిది

(మొదటిపేజీ తరువాయి)

ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వారిని అప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నేను ఏదో ఒక నియోజకవర్గం నుంచి పోటీ చేసే అవకాశం ఉన్న పాలేరు ప్రజలకు సేవ చేయాలనే ఇక్కడికి వచ్చానన్నారు. కానీ నేను ఊహించిన దానికంటే ఎక్కువగా ప్రజలు ప్రేమ, అభిమానాలు చూపించి 50వేల పైచిలుక మెజార్టీని ఇచ్చి ఆశీర్వదించడంతో మంత్రిని అయ్యానన్నారు. ఈ గెలుపులో కమ్యూనిస్టు సోదరులు అహర్నిషలు కృషి చేశారని, తప్పకుండా వారికి తాను అండగా ఉంటానన్నారు. ఈ సారి పాలేరునియోజకవర్గంలో నేను ప్రచారం చేయకుండానే ప్రజలు నన్ను గెలిపించేలా అభివృద్ధి చేయడంతో పాటు, ప్రతి ఒక్కరికి అండగా ఉంటానన్నారు. తాను ప్రజల మనిషినని ఎప్పుడూ జనంతోనే మమేకమవుతూ ఉంటానని అన్నారు. వరుసగా అసెంబ్లీ,లోక్ సభ ఎన్నికలు రావడం వల్ల అన్ని గ్రామాలలో పర్యటన చేపట్టడం ఆలస్యమైందన్నారు. కోడ్ ముగిశాక పల్లెల్లో అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని అన్నారు. శీనన్నా అని పిలిస్తే నేనున్నా అంటూ...అండగా నిలుస్తానని అభయమిచ్చారు. తన దృష్టికి తీసుకువచ్చిన ప్రజా సమస్యలన్నిటీని పరిష్కరించడం జరగుతుందన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం అన్ని వర్గాలను కలుపుకుపోతూ ఇందిరమ్మ కమిటీలను వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యుడు సిద్దినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు అజ్మీరా రామ్మూర్తి, జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల కమలాకర్, ఎడ్లపల్లి శంకరయ్య, పగిళ్ల వీరభద్రం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్‌పాషా, పాలేరునియోజకవర్గ నాయకులు లింగా వెంకట్‌నారాయణ, ఎంపిటీసీలు కొమరబత్తిని అన్నమ్మ, బానోత్ రామ్మూర్తి, మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మండల సమితి సభ్యులు కొనకటి కృష్ణరెడ్డి, పాసంగుల చంద్రరావు, ఏలూరి భాస్కర్‌రావు, స్టేట్ క్యాంపెన్ కమిటి కన్వీనర్ ధరావత్ రామ్మూర్తి నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్ది మల్లారెడ్డి, బైరు హరినాథ్‌బాబు, కొప్పుల ఆంజనేయులు, అంబటి సుబ్బారావు, మద్ది కిషోర్‌రెడ్డి, తిప్పని రాజశేఖర్‌రెడ్డి, తోట వీరభద్రం, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు తమ్మినేని నవీన్, మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్‌రెడ్డి, నాయకులు మద్ది వీరారెడ్డి, మొక్క శేఖర్‌గౌడ్, కన్నేటి వెంకన్న, వీరెల్లి అప్పారావు, బోడ వెంకన్న, షాబాద్ మాధవరెడ్డి, భూక్య సురేష్ నాయక్, వెంపటి రవి, వెంపటి వెంకన్న, కొప్పుల ఆంజనేయులు, బ్రహ్మానందరెడ్డి, ప్రతాపనేని రఘు, ముత్యం చిన్న కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



# పల్లెల్లో కానరాని పాడి గేదెలు..!

(మొదటిపేజీ తరువాయి)

ముందుకు సాగడం లేదు. దీంతో రైతులు నానాటికీ ఆర్థికంగా వెనుకబడి పోవడమే కాకుండా ఒకట్రెండు పశువులు ఉన్నప్పటికీ వాటిని పోషించే పరిస్థితి లేక తెగనుమ్ముతున్నారు. రైతులను ప్రోత్సహించే పాడిపశువులను అందించే పరిస్థితి లేని కారణంగా వాటి సంఖ్య గణనీయంగా తగ్గిపోతోంది. దీంతో ప్రజలకు స్వచ్ఛమైన పాలు కరువై కల్తీ పాలను వాడక తప్పడం లేదు. ఇదిలా గోదావరి పరివాహక ప్రాంతాల్లో మినహా ఎక్కడా పాడిపశువులు కానరావడం లేదు. ఈ ప్రాంతాల్లో పశువులు మేసేందుకు కావాల్సిన పచ్చిగడ్డి అందుబాటులో ఉండటంతో పాటు, ఎంతోకొంత దానా పండించుకునే అవకాశం ఉడటంతో రైతులు పశువుల పేంపకంపై రైతులు మక్కువ చూపుతున్నారు. ఇతర ప్రాంతాల్లో ఈ ఇందుకు భిన్నమైన పరిస్థితులు ఉన్నాయి.

**ప్రోత్సాహం కరువు...**

పాడి పరిశ్రమ అభివృద్ధి చెందడానికి పాలకులు రైతులను ప్రోత్సహించడం లేదు. దీంతో పాడిపశువుల పెంపకానికి రైతులు దూరమవుతున్నారు. పాడి పరిశ్రమపై ఆధారపడి గతంలో ఎందరో చక్కటి జీవనాన్ని సాగించారు. నేడు నిరుద్యోగం పెచ్చు మీరుతున్న రోజుల్లో యువతకు పాడిపరిశ్రమపై అవగాహన కల్పిస్తే మేలు చేకూరే అవకాశం ఉంది. పల్లెల్లో కూడా వందలాది లీటర్ల పాలప్యాకెట్లు అమ్ముడుపోతున్నాయంటే పాడి పరిశ్రమ ఏ మేరకు దెబ్బ తిన్నదో తెలుస్తోంది. దీనిని అదిగమించడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ చేపట్టాల్సిన అవసరం ఉంది. గేదెలను సబ్సిడిపై అందించి ప్రోత్సహించడంతో పాటు అధిక ఉత్పత్రి రావడానికి తీసుకోవాల్సిన మెలుకువలు, మేలు జాతి పశువుల ద్వారా గర్భాదారణ పై అవగాహన కల్పింస్తే వెనుకబడిన పాడి మరింత ముందుకు సాగే అవకాశం ఉంది. ఈ విషయంపై ప్రభుత్వంతో దృష్టి సారించి పశుక్రాంతి పథకానికి మళ్లీ జీవంపోసి పల్లెలతో పాటు ఆసక్తి ఉన్న వారికి పాడి గేదలు అందించి ఆర్థిక పోరోగతికి సహకరించాలని పలువురు కోరుతున్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్ వితరణ

ప్రజాపక్షం/ఖమ్మం : లయన్స్‌క్లబ్ ఆఫ్ ఖమ్మం ఆధ్వర్యంలో కల్లూరు మండలం చిన్న కోరుకొండి గ్రామానికి చెందిన నిరుపేద మహిళకు కుట్టుమిషన్ వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ... ఎంతో మంది నిరుపేద మహిళలకు వారి కుటుంబ పోషణకు ఆర్థిక చేయూతగా కుట్టు మిషన్లు అందిస్తున్నామన్నారు. ఇటువంటి కార్యక్రమాలు చేయడం ఎంతో ఆనందంగా ఉందని, ఇంకా రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి వేముల హనుమంతరావు, జోన్ చైర్మర్ డాక్టర్ డిపిసి రావు, లయన్ క్లబ్ సభ్యులు గెల్లా శ్రీరామ్, వి. వెంకయ్య, దుర్గా నాగేశ్వరరావు, అబ్దుల్ అలీమ్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# కామ్రేడ్ అంటే..ముందుకు సాగేవాడు







(మొదటిపేజీ తరువాయి)

కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా శాఖ కార్యదర్శి దొంగల తిరపతిరావు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో శైలజ టీచర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యమంటే ప్రభుత్వాలు మారడం కాదని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం, సంక్షేమాన్ని అమలు చేయడం అదే సమయంలో ప్రతి ఒక్కరు హక్కులు పొందేవిధంగా చూడటమని ఆమె తెలిపారు. దేశంలో మతతత్వ శక్తులు విష ప్రచారం చేస్తున్నాయని విప్లవ శక్తులు ఈ విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలన్నారు. ప్రధాని మోడీ అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తూ ఓటర్లను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన దిగజారుడు వ్యాఖ్యలు ఆయన రాజకీయ పతనాన్ని చూసిస్తున్నాయని శైలజ టీచర్ తెలిపారు. చివరకు ఇండియా కూటమి అధికారంలోకి వస్తే అయోధ్య రామాలయాన్ని కూలుస్తారన్న దిగజారుడు ప్రచారం చేస్తున్నారని ఇంత జరుగుతున్న ఎన్నికల సంఘం పట్టించుకోవడం లేదన్నారు. అన్ని మాధ్యమాలను ఉపయోగించుకుని మతతత్వ శక్తుల నిజరూపాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. కేరళలో ప్రజా ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించామని అక్కడి కుటుంబ ఆరోగ్య కేంద్రాలు స్టార్ ఆసుపత్రులను తలపిస్తాయని శైలజ టీచర్ తెలిపారు. కుటుంబ ఆరోగ్య కేంద్రాల ద్వారా శిశు మరణాల రేటును గణనీయంగా తగ్గించామని ఆమె తెలిపారు. మతతత్వ శక్తులు కేరళలో లెఫ్ట్ విజయాన్ని అడ్డు కోలేవని వారు అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నట్లు శైలజ టీచర్ తెలిపారు.

**భారీ ప్రదర్శన ...**

సిపిఎం కార్యాలయ ప్రారంభోత్సవాన్ని దృష్టిలో ఉంచుకుని ఆదివారం సిపిఎం భారీ ప్రదర్శన నిర్వహించింది. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఎర్ర కవాతు నిర్వహించారు. ఎన్నెస్టి రోడ్డులోని సిపిఎం కార్యాలయం నుండి హవేలీ కార్యాలయం వరకు జరిగిన ప్రదర్శన నగర ప్రజలను ఆకర్షించింది. పార్టీ కార్యాలయంలోని వివిధ విభాగాలను పార్టీ నాయకులు తమ్మినేని వీరభద్రం, పోతినేని సుదర్శన్ రావు, బొంతు రాంబాబు ప్రారంభించగా పార్టీ కార్యాలయం వద్ద అరుణ పతాకాన్ని జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావుఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం. సాయిబాబు, బి. వెంకట్, మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ, ఎం. సాయిబాబు, యర్రా శ్రీకాంత్, వై. విక్రం తదితరులు పాల్గొన్నారు.

# ధన్యజీవి బందెల నర్సయ్య

- ఆయన పార్టీకి చేసిన సేవలు మరువలేనివి
- బందెల కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది
- ఎంఎల్ఎ కూనంనేని





**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** మన నుండి భౌతకంగా దూరమైన డిహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు బందెల నర్సయ్య నిరంతరం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉండి పోతారని, ఆయన పార్టీకి, పార్టీ ద్వారా ప్రజలకు చేసిన సేవలు నిరంతరం నిలిచిపోతాయని, అందుకే ఆయన ధన్యజీవి అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. అనారోగ్య కారణంతో ఇటీవల మృతి చెందిన బందెల సంతాప సభ ఆదివారం రుద్రంపూర్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసిన పలువురు నివాళ్లర్పించారు. అనంతరం కూనంనేని మాట్లాడుతూ నర్సయ్య నిబంధత గల వ్యక్తి అని ఆ నిబద్ధతే ఆయనను రాష్ట్ర స్థాయి నాయకున్ని చేసిందన్నారు. తనకుంటూ ఏమీ ఉంచుకోకుండా నిస్వార్ధంగా పార్టీ కోసం కష్టపడ్డాడని చెప్పారు. ఇలాంటి నిబద్ధత గల నాయకులు ఉండటం వల్లే కమ్యూనిస్టు పార్టీ జెండా అన్ని పరిస్థితులను ఎదురొడ్డి రెపరెపలాడుతోందన్నారు. ఇలాంటి నిబంధత గల నాయకున్ని కోల్పోవడం బాధాకరమని, ఆయన లేని లోటును ఆ కుటంబానికి, పార్టీకి గానీ ఎవ్వరూ తీర్చలేరన్నారు. బందెల నర్సయ్య కుటుంబానికి సిపిఐ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని చెప్పారు. ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తూ, బందెల ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. సలిగంటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సలహాదారు శేషయ్య, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనీల్, డిహెచ్‌పిఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్, డిహెచ్‌పిఎస్ గౌరవ అధ్యక్షులు ఏసురత్నం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, చంద్రగిరి శ్రీనివాస్, కే సారయ్య, దేవరకొండ శంకర్, నున్న లక్ష్మీ కుమారి, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సెంట్రల్ కమిటీ సభ్యులు వీరస్వామి, బ్రాంచ్ కార్యదర్శి మల్లిఖార్జున్, జిల్లా కౌన్సిల్ సభ్యులు వాసిరెడ్డి మురళీ, బంధం నాగయ్య, ఉడత ఐలయ్య, కంచర్ల జమలయ్య, భూక్య శ్రీనివాస్, ముఇగడప వెంకటేశ్వర్లు, యూసఫ్, మాచర్ల శ్రీనివాస్‌తో, కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్న, నాగ సీతారాములుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో విద్వేష రాజకీయాలను తిప్పికొట్టాలి

## ఘనంగా సుందరయ్య 39వ వర్ధంతి




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** దేశంలో నెలకొన్న విద్వేష రాజకీయాలను తిప్పికొడుతూ సామరస్య జీవనాన్ని కాపాడటమే సుందరయ్యకు మనమిచ్చే నిజమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. ఆదివారం ఖమ్మం నగరంలోని సుందరయ్య భవన్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత, పేదల పెన్నిధి, కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఆర్. ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సభలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ వర్గ రహిత సమాజం సాధించటం అంత సులభమైన పని కాదన్నారు. అనేక ఆటుపోట్లు ఎదుర్కొవాల్సి ఉంటుందన్నారు. పార్టీ విధానం పట్ల వినయ విధేయతలు, నిరాడంబర జీవితం ఎల్లప్పుడు కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండటం వలన సుందరయ్య అత్యుత్తమ కమ్యూనిస్టు నాయకుడయ్యారన్నారు. రాబోయే కాలంలో ప్రజా సమస్యలపై ఉద్యమాలను నిర్మించటమే మనం సుందరయ్యకిచ్చే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, మాచర్ల భారతి, పార్టీ రాష్ట్ర నాయకులు ఎం. సుబ్బారావు, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై. విక్రం, కళ్యాణం వెంకటేశ్వరరావు, మల్లెంపాటి వీరభద్రరావు, డాక్టర్ సి. భారవి, రఫీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్క్‌లో ప్రతిభ చాటిన కృష్ణవేణి విద్యార్థులు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** బిఆర్క్, బి ప్లానింగ్ ఫలితాలలో కృష్ణవేణి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి ఉత్తమ ర్యాంకులు సాధించి మరోసారి విజయకేతనం ఎగురవేశారని కళాశాల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు తెలిపారు. ఆదివారం ప్రకటించిన ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు డి. సోనియా 7, ఎం. మోహిత్ 72, ఎ. ప్రణీత్ పవర్ 149, ఎం. ఉజ్వాలా మానస 390, పి. నవదీప్ 462, ఎం శశాంక్ 487, జి. కార్తీక్ 586, వై. ఉమేష్ చంద్రాస్ 648, ఆర్. మేఘన 751, పి. రోహిత్‌కుమార్ 821, ఎ. హర్షిత్ 1029, ఎస్. ప్రియదర్శిని 1212, బి. వరుణ్ 1413, డి. ప్రేమ్‌కుమార్ 1592, ఎల్. సాయికుమార్ 1644, బి. భరత్ కుమార్ 1682, బి. విశాల్ 1838, బి. చరణ్ 1873, జి. రోహిత్ 2138, డి. జయశ్రీ 2283, డి. అచ్యుత్ 2354, బి. ఇందుమతి 2385, బి. ప్రియాంక 2399, బి. శ్రీనివాస్ 2455, జి. స్మైలి 2456, బి. దినేష్ 2538, బి. రాంచరణ్ తేజ్ 2623, డి. అరవింద్ 2996 వంటి ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు ఆయన తెలిపారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, కృషి చేసిన అధ్యాపకులను డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ గుర్రం రాంచంద్రయ్య, అకాడమిక్ ఇంచార్జి వంశీకృష్ణ, ఏవో నిరంజన్ కుమార్ తదితరులు అభినందించారు.

# సోమ్లా నాయక్‌ను పరామర్శించిన మంత్రి తుమ్మల



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మంజిల్లా మాజీ అధ్యక్షులు బానోత్ సోమ్లా నాయక్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించారు. అనారోగ్యానికి గుర్రై హైదరాబాద్ జూబ్లీహీల్స్‌లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సోమ్లా నాయక్‌ను ఆదివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించారు. వైద్యులతో మంత్రి తుమ్మల మాట్లాడి సోమ్లా నాయక్ ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులకు మంత్రి సూచించారు. సోమ్లా నాయక్‌కు తాము అండగా ఉంటామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.

# జెఈఈ బిఆర్క్ ఫలితాల్లో రెజొనెన్స్ ప్రభంజనం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** దేశ వ్యాప్తంగా నిర్వహించిన జెఈఈ (బిఆర్క్) ఫలితాలలో రెజొనెన్స్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి ప్రభంజనం సృష్టించారని కళాశాల డైరెక్టర్లు ఆర్‌వి నాగేంద్రకుమార్, కొండా శ్రీధర్ రావు లు తెలిపారు. జాతీయ స్థాయిలో వివిధ కేటగిరిలలో ఆలిండియా ర్యాంకులు జే. శ్రీకాంత్ 10, జీవన్ కుమార్ 645, ఆఫనాన్ ఫైసల్ 1217, కె. హర్షవర్ధన్ 1699, సాయి చరణ్ 1865, బి. సరిత 1962, బి. వినాయక్ 2023, కె. కేశవ్‌కుమార్ 2403, డి. రిషిక్ 2608, హేమలత 2751, సాయి గాయత్రి 4127, అంజాద్ 5732, లాస్యశ్రీ 5799 ర్యాంకులు సాధించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతటి ఘన విజయం సాధించడానికి పటిష్ట ప్రణాళిక, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, బోధనానుభవం కలిగిన మేనేజ్‌మెంట్ కారణమని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను డైరెక్టర్లు ఆర్‌వి నాగేంద్రకుమార్, కె. శ్రీధర్‌రావు, ప్రిన్సిపాల్స్ సతీష్, భాస్కర్‌రెడ్డి, శాంతి, అధ్యాపకులు అభినందించారు.

# బిఆర్క్ ఫలితాల్లో హార్వెస్ట్‌కు ఉత్తమ ర్యాంకులు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జెఈఈ (బిఆర్క్), ప్లానింగ్ పరీక్షా ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు ఆలిండియా టాప్ ర్యాంకులు సాధించినట్లు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యా సంస్థల యాజమాన్యం ఆదివారం తెలిపారు. రెండవ దఫా మెయిన్స్ బిఆర్క్ ఫలితాల్లో ఎ. రాహుల్ పృథ్వీ ఆలిండియా 24వ ర్యాంకు సాధించినట్లు వారు తెలిపారు. అదేవిధంగా వి. సత్య తథాగత్ 297 ర్యాంకు సాధించినట్లు వారు తెలిపారు. వివిధ కేటగిరిలలో తమ విద్యార్థులు వి. శ్రీకాంత్ 40, జి. చిన్మయి 85, ఆర్. అమూల్య 237, బి. హైందవి రాథోడ్ 335, డి. సంతోష్ 382, ఎస్. కరుణ శేఖర్ 403, బి. ఈశ్వర్ కీర్తన్ 455, పి. హేమశ్రీ 737, బి. కార్తిక 750, ఎస్. అరవింద్ సన్ని 792, జి. సాయిసుచరిత 915, ఎం. నాగఫణి 939, ఎన్. తపస్వి 962 ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ప్లానింగ్ విభాగంలో బి. కార్తిక 271 ర్యాంకు సాధించినట్లు తెలిపారు. బిఆర్క్ విభాగంలో 100 లోపు ముగ్గురు, 1000 లోపు 15 మంది, 2000 లోపు 25 మంది, 3000 లోపు 32 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ పి. రవిమారుత్, ప్రిన్సిపాల్ ఆర్. పార్వతిరెడ్డి లు అభినందించారు.

# జెఈఈ బిఆర్క్ ఫలితాల్లో శ్రీ చైతన్యదే అగ్రస్థానం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జెఈఈ మెయిన్స్ బిఆర్క్, ప్లానింగ్ ఫలితాల్లో ఖమ్మం శ్రీచైతన్య కళాశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి అగ్రస్థానంలో నిలిచినట్లు కళాశాల ఛైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య తెలిపారు. ఆదివారం వెలువడిన ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు వివిధ కేటగిరిల్లో 3, 3, 5, 17, 28, 53, 54, 64, 80, 96, 98, 108, 114, 187, 200, 213, 228, 231, 303, 378, 379, 380, 381, 382, 394, 414, 425, 431, 455, 488, 517, 548, 580, 614, 617, 630, 728, 786, 817, 895, 899, 932, 982, 986 వంటి ర్యాంకులు సాధించినట్లు వారు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఛైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్స్ శ్రీవిద్య, అకాడమిక్ డైరెక్టర్లు బి. సాయిగీతిక, డిజిఎం సిహెచ్ చేతన్ మాథుర్, అకాడమిక్ డిన్ ఎన్‌ఆర్‌ఎస్‌డి వర్మ, ఏజిఎంలు సిహెచ్ బ్రహ్మం, జి. ప్రకాష్, జి. గోపాలకృష్ణ, ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు తదితరులు అభినందించారు.

# చార్ దాం యాత్ర విజయవంతం కావాలి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** చార్ దాం యాత్ర విజయ వంతం కావాలని ఖమ్మం పెవి లియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసి యేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాకం శ్యామ్ బాబు తెలిపారు. ఆదివారం పెవిలియన్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో చార్ దాం యాత్రకు వెళ్తున్న డాక్టర్ సీతయ్య, గోవింద్ రెడ్డి, వెంకటరెడ్డి, డాక్టర్ హరి ల బృందానికి అభినందనలు , శుభా కాంక్షలు తెలిపారు. యాత్రకు వెళ్తున్న బృందం సభ్యులకు ప్రయాణంలో చదువుకోవడానికి వాకర్స్ అసోసియేషన్ ఆర్గనైజేషన్ సెక్రటరీ రాకం శ్యాంబాబు ఆధ్యాత్మిక పుస్తకాలను బహూకరించారు. 15 రోజుల పాటు యాత్రకు వెళ్తున్న బృందం సభ్యులు విజయవంతంగా వెళ్లి మరల స్వస్థలాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కమిటీ సభ్యులు మందా వెంకటేశ్వర్లు, నర్సింహారావు, వేణు, కృష్ణయ్య, శ్రీను, దుర్గేష్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## రామయ్య...నేనున్నాయ్యా

### - సమస్య విన్నవించిన పద్మశ్రీ దరిపల్లికి మంత్రి పొంగులేటి అభయం




**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** సారు..మా ఫంక్షన్‌హాల్ అనుమతి విషయంలో మున్సిపల్ ఆఫీసోళ్ళు బాగా ఆలస్యం చేస్తున్నారు. మీరే చూడాలి అంటూ పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విన్నవించారు. ఆదివారం నిర్వహించిన ప్రజలచెంతకే మీ శీనన్న కార్యక్రమానికి హాజరైన వనజీవిని ఆత్మీయంగా పలకరించి తన పక్కను కూర్చోబెట్టుకుని కనుక్కున్నారు. దీనిపై స్పందించిన మంత్రి పొంగులేటి నేనున్నా అంటూ అభయమిచ్చారు. నువ్వేమీ దిగులు పడకు అంటూ భరోసా ఇచ్చారు. ఆరోగ్యం ఎలా ఉంది అంటూ ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా రామయ్య కుమారుడు కనకయ్య, కోడలు సుధారణి మంత్రితో మున్సిపల్ కార్పొరేషన్‌లో అధికారులు సంతకం చేయాల్సి ఉందని వివరించారు. తప్పక పని చేపిద్దాం..జాప్యం లేకుండా చూద్దాం అన్నారు.

## తునికాకు కార్మికుడిపై అడవి పంది దాడి



**ప్రజాపక్షం/కరకగూడెం:** కరకగూడెం మండలం చిరుమల్ల గ్రామపంచాయతీ పోల కమ్మతోగు గ్రామానికి చెందిన ఏడుళ్ళ బుచ్చయ్య తునికాకు కట్లకు అడవికి వెళ్ళగా అతనిపై అడవి పంది దాడి చేసింది. ఈ ఘటనలో బుచ్చయ్య తొడకు గాయం అవ్వగా నడుములో నొప్పి వస్తుందని వాపోయాడు. తునికాకు సేకరణ చేస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన బుచ్చయ్యకు ఇన్సూరెన్స్ రూపంలో భద్రత కల్పించాలని టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి చందా మధు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## అకాల వర్షానికి పిడుగుపాటు



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండలం చిన్న కోరుకొండి గ్రామంలో ఆదివారం కురిసిన అకాల వర్షంకు మూల గుండ్ల కోటయ్య దొడ్డిలో తాటి చెట్టుపై పిడుగు పడింది. పిడుగు పాటుకి భయభ్రాంతులకు గురైన సమీపంలోని గ్రామస్తులు చెట్టు మీద పడటంతో ఊపిరి పీల్చుకున్నారు. ఆ తర్వాత మంటలు వ్యాపించడంతో సమీప గ్రామస్తులు కుటుంబీకులు ఆశ్చర్యంగా చూస్తున్నారు. ఊరు మధ్యలో ఉన్న తాటి చెట్టు పై పడటంతో గుంపులు గుంపులుగా చూస్తున్నారు.

## శ్రీ సద్గురు ఆశ్రమంలో ముగింపు దశకు చేరిన లక్ష సీడ్ బాల్స్ తయారీ



**ప్రజాపక్షం/ములకలపల్లి:** శ్రీ సద్గురు ఆశ్రమం అచల పీఠంలో లక్ష సీడ్ బాల్స్ తయారీ జరుగుతున్న సంగతి పాఠకులకు తెలిసినదే. తయారీ ముగింపు దశకు వచ్చింది. వాతావరణం అనుకూలంగా ఉన్నప్పుడు అనగా వర్షం పడి కాస్త నేల మెత్త పడగానే సీడ్ బాల్స్ విసిరి వేయటానికి సిద్ధమవుతున్నారు. బాల్స్ అన్ని ఎండబెట్టడం పూర్తి అయింది. బాక్స్‌లో సిద్ధం చేశారు. సీడ్ బాల్స్ విసిరి వేసే తేదీని పత్రిక ముఖంగా తెలియజేస్తామని ఆశ్రమం నిర్వహకులు తెలిపారు.

## చికిత్స పొందుతూ యువకుడి మృతి

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటనపై రఘునాథపాలెం పోలీస్ స్టేషన్‌లో ఆదివారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఖమ్మం నగరంలోని బాలపేట తండాకు చెందిన ఆటో డ్రైవర్ దరావత్ నాగులు బుజ్జి దంపతుల పెద్ద కుమారుడు దరావత్ వికాస్ (18) చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈనెల ఐదున తండాకు చెందిన పలువురు యువకులు డిజెలు తీసుకు వచ్చేందుకు ట్రాలీ ఆటోలో రఘునాథపాలెం మండలంలోని రాంక్యాతండాకు వెళ్తుండగా గ్రామ సమీపంలోని మూల మలుపు వద్ద ఆటో పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో పలువురికి గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన వికాస్‌ను చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించారు. ఆరోగ్యం విషమించి వికాస్ ఆదివారం మృతిచెందాడు. వికాస్ ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. కొడుకు మృతితో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# జీవవైవిద్యానికి తూట్లు..!





**-ప్రశ్నార్ధకంగా మారిన మానవ మనుగడ**
**-పరిరక్షణకు ఆమడ దూరంలో జీవవైవిద్యం**

**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** అన్నపురెడ్డిపల్లి మండలంలో జీవవైవిద్యానికి తూట్లు పడుతున్నాయి అనటంలో సందే హం లేదు. జీవ వైవిధ్యాన్ని పరిరక్షించవలసిన అధికారులే నిర్లక్ష్య ధోరణితో జీవవైవిద్యాన్ని సంరక్షించలేకపోతున్నారు. అసలు ఈ జీవ వైవిధ్యం అంటే ఏమిటి.... జీవో వైవిధ్యం వలన మానవ మనుగడలో దీని పాత్ర ఎంత...భూమి ఆవరణంలో మానవ మనుగడ కొనసాగించాలంటే జీవం వైవిధ్యం ఈ రెండింటి మధ్యలో మానవ మనుగడ సాగుతుందన్న విషయం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మనం నివసించే భూమిపై ఉన్నటువంటి వృత్తికలో ఎన్నో రకాలు సూక్ష్మ జీవులు క్రిములు కీటకాలు బ్యాక్టీరియాలు వైరస్లు, చిన్న చిన్న కణాలు, పెద్ద జంతువు దగ్గర నుంచి అతి సూక్ష్మాతి సూక్ష్మమైన శిలీంధ్రాలు, సైవలాలు వరకు కూడా ఈ మృత్తికలో ఉంటాయి వీటి వలన మనిషికి కావాలసినటువంటి ఆహార ఉత్పత్తులను అందించడంలో వీటి పాత్ర ఎంతైనా ఉంటుంది. చెట్లు పెరగటానికి ఫలించటానికి వృద్ధి చెందటానికి ప్రత్యేకమైన పాత్రను ఇవి పోషిస్తాయి ఇటువంటి గొప్ప విషయాన్ని మానవుడు గ్రహించకుండా....పంట పొలాలలో అడవులలో మైదాన ప్రాంతాలలో ఎక్కడపడితే అక్కడ చెట్లను కాల్చడం పొలాలలో వరి ఫైరు మొక్కలను కాల్చడం అడవులలో చెట్లను కాల్చడం..ఈ విధంగా చేయడం వలన మృత్తికలు ఉన్నటువంటి అనేక రకాల జీవులు చనిపోతున్నాయి. అంతేకాకుండా భూమిలో ఉండేటువంటి నత్రజని భాస్వరం, సేంద్రీయ కార్బన్ పదార్థాలు. వాటి స్వభావాన్ని కోల్పోయే పరిస్థితులు ఉన్నాయి ఈ విధంగా జరగడం వలన మృత్తిక తన సారవంతాన్ని కోల్పోవడం జరుగుతుంది. దీని వలన పంటల ఉత్పత్తి చెట్లు పెరుగుదల...ఆగిపోయే పరిస్థితి ఏర్పడుతుంది ఇదే ఈ విధంగానే కొనసాగితే మానవ మనుగడ కొనసాగడం ప్రశ్నార్ధకంగా మారుతుంది. ఇదిలా ఉండగా ప్రభుత్వ అధికారులే జీవ వైవిధ్యాన్ని పరిరక్షించవలసింది పోయి అన్నపురెడ్డిపల్లి మండలం మర్రిగూడెం అబ్బుగూడెం గ్రామంలో ఉన్నటువంటి ఫారెస్ట్ కార్పొరేషన్‌కు సంబంధించిన అటవీ ప్రాంతంలో కంచే చేన్ మేసినట్టు జామాయిలు మొద్దులను ఎక్కడపడితే అక్కడ కాల్చడం విడ్డూరంగా ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దీనిపై ప్రత్యేక శ్రద్ధను పెట్టి ప్రజల్లో జీవ వైవిధ్యంపై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యవంతులుగా చేసి రానున్న తరాలకు జీవ వైవిధ్యాన్ని పరిరక్షించి మంచి సారవంతమైన మృత్తికను అందించే దిశగా ప్రయత్నాలు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా సుందరయ్య 39వ వర్ధంతి వేడుకలు



**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం, తెల్దారుపల్లి, తల్లంపాడు, యం,వెంకటాయపాలెం, పొన్నెకల్లు, కాచిరాజుగూడెం, ఆరెంపుల, నాయుడుపేట, ఆరెకోడు, ముత్తగూడెం గ్రామాల్లో సుందరయ్య 39వ వర్ధంతి వేడుకలను సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. దీనికి సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యి ఏర్పాటు చేసిన చిత్రపటాలకు శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఖమ్మం నగరంలోని ఖానాపురం హవేలీ కమిటీ ఆధ్వర్యంలో నిర్మించిన సత్తెనపల్లి రామకృష్ణ భవన్ ప్రారంభోత్సవానికి భారీ సంఖ్యలో మోటర్ సైకిల్ ర్యాలీతో బైలుదేరి అక్కడికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు బత్తినేని వెంకటేశ్వరరావు, సిద్ధినేని కోటయ్య, మామిండ్ల సంజీవరెడ్డి, మండల నాయకులు ఊరడి సుదర్శన్‌రెడ్డి, సిలువేరు బాబు, యామిని ఉపేందర్, పొన్నం వెంకటరమణ, తాటి వెంకటేశ్వర్లు, అద్దంకి తిరుమలయ్య, ఏటుకూరి ప్రసాదరావు, రంజాన్, పెండాల్యల సుమతి, పద్మ, పొన్నం మురళీ, వట్టికోట నరేష్, విజయ్‌రెడ్డి, సిరికొండ నగేష్, వెంకట్రావు, కోటి శ్రీనివాస్, పెంట్యాల నాగేశ్వరరావు, దుండిగల నాగయ్య, వెంకటేశ్వర్లు, గడ్డం వీరబాబు, అనీష్, సోమరాజు, పవన్‌రెడ్డి, వినోద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటరు చిట్టీలు పంపిణీ పూర్తి



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో ఎమ్మెల్సీ ఓటు వినియోగించుకునేందుకు ఓటర్లకు పోలింగ్ చిట్టిలను పంపిణీ చేయడం పూర్తయినట్లు ఆర్డీవో రాజేంద్ర తెలిపారు. ప్రవీణ్ డివిజన్ పరిధిలో 22 పోలింగ్ కేంద్రాలలో 17, 218 మంది ఓటర్లకు గాను 22 మంది బి ఎల్ వో లు ఇంటింటికి తిరిగి పంపిణీ చేయడం జరిగిందని ఇంకను ఇతర రాష్ట్రాలు జిల్లాలలో ఉన్న వారికి అక్కడక్కడ పోయాయని అవి కూడా రెండు రోజుల్లో పూర్తవుతాయని ఆర్డిఓ పేర్కొన్నారు. ఈ మేరకు ఓటర్ల జాబితా కార్యాలయంలో సిద్ధంగా ఉంచినట్లు వివరించారు. ఏన్కూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో రెండు పోలింగ్ కేంద్రాలు లో 1,515 మంది పట్టభద్రులుఓటును వినియోగించుకోనున్నారు. కల్లూరు లో నాలుగు పోలింగ్ కేంద్రాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయగా 3,709 మంది , పెనుబల్లి లో రెండు పోలింగ్ కేంద్రాలు 2,440 మంది, సత్తుపల్లిలో 10 పోలింగ్ కేంద్రాలలో 4,469 మంది, తల్లాడలో రెండు పోలింగ్ కేంద్రాలు 2,604 మంది, వేంసూరులో రెండు పోలింగ్ కేంద్రాలు లో 2,277 మంది పట్టభద్రులు రెవెన్యూ డివిజన్ మొత్తం పట్టభద్రులు 17,218 వినియోగించుకుంటున్నట్లు ఆర్డీవో తెలిపారు. వీరందరికీ బి ఎల్ వో లు ఇంటింటికి వెళ్లి ఓటర్ చిట్టీలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఓటర్లు తమ ఓటును ఈ నెల 27వ తేదీ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు తమ ఓటును వినియోగించుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# మత్తులో యువత చిత్తు..!





**ప్రజాపక్షం/కరకగూడెం:** యువత దేశానికి వెన్నుముక అన్న నానుడి నేటికీ పెద్దల చెబుతున్న మాట. కాని నేటి యువత మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా ఒకప్పుడు యువత అంటే క్రీడలకు చిరునామా అనే మాటలు నేడు నీటి మూటలుగా మారాయి. దీనిపై ప్రజాపక్షం ప్రత్యేక కథనం..

### యువత భవితకి తూట్లు...

ఇప్పటి యువతకు పెద్దలు సరిగ్గా చెప్పక పోవడం, సరైన త్రోవలో నడవకపోవడంతో తప్పుదోవ పడుతున్నారు. 13 సంవత్సరాల వయసు వచ్చిందంటే చెప్పేవారు లేక సులభంగా తప్పుడు మార్గాన్ని ఎంచుకుని తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో యువత మత్తుకు బానిస కావడం, చెడు వ్యసనాలకు దగ్గరై వారి బంగారు భవిష్యత్ అంధకారమవుతుంది.. ఇప్పటికే అనేక మంది యువకులు మద్యంతో పాటు, గంజాయి కూడా సేవించడంతో శక్తి హీనులతవుతున్నారు. గంజాయి మత్తులో యువకులు ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం లాంటి ఘటనలు తరచూ చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా తమ బిడ్డలు ఉదయం లేచిన దగ్గర్నుంచి ఇంటికి చేరే వరకు ఎక్కడికి వెళ్తున్నారు. ఏమి చేస్తున్నారనే ఆచూకీ తీయాల్సిన తల్లిదండ్రులు మాత్రం మా పిల్లలకి ఎలాంటి అలవాట్లు లేవని, స్నేహితులే అలవాటు చేస్తున్నారని, ఒకరిపై ఒకరు నిందలు మోపుతూ తమ బిడ్డల బంగారు భవిష్యత్తు బాగుచేయడంలో విఫలమవుతున్నారు. ఇక్కడ తల్లితండ్రుల పాత్ర చాలా ముఖ్యమైనది.

### మత్తుతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కలుషితం...

బంగారు భవిష్యత్తు తరాలకు బాటలు వేయాల్సిన యువత, ఇప్పుడు చెడు వ్యసనాలకు లోనవుతుందనడంలో అతిశయోక్తి లేదు. మత్తు సామ్రాజ్యం ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలకు వ్యాపించడంతో అంతులేని అనర్థాలకు కారణమవుతోంది. గ్రామీణ, పట్టణ ప్రాంతంలో అరుదుగా లభించే మత్తు పదార్థాలు ఎక్కువగా అందుబాటులోకి రావడంతో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలలో ఉన్న యువత గుండెల్లో చిచ్చురేపుతోంది.

### ఓ యువతా మేలుకో.. నీ లక్ష్యాన్ని చేరుకో..

ఈ ప్రపంచంలో 50 శాతానికి పైగా యువత ఉన్న దేశంగా భారత దేశాన్ని గర్వంగా చెప్పుకుంటాం. ఇతర దే లలో మధ్య వయస్కులు, వృద్ధులు ఎక్కువగా ఉన్నట్టు కూడా అధికారిక అంచనా. యువత మీద దేశం అనేక ఆశలు పెట్టుకుంటోంది. ఆలోచన, ప్రవర్తన, ఆచరణ, దృక్పథం, సిద్ధాంత ప్రాతిపదిక, సవాళ్లను అధిగమించేత త్వం యువత శక్తిని అంచనా వేయడానికి బాగా ఉపయోగపడతాయి. మనిషి ఆలోచనలు వక్రమార్గం పట్టించి, కర్తవ్యం మీద కేంద్రీకరించకుండా చేసి, సృజనాత్మ కంగా ప్రశ్నించే స్థాయి నుంచి దేనిని పట్టించుకోని స్థబ్దతకు తీసుకువచ్చే దుర్మార్గపు అవలక్షణాలు ఎన్నో. విద్యా రంగంలోనూ, సమాజంలోనూ, చేతిలో సెల్ ఫోన్, బైక్, సినిమాలు, సీరియల్ లోని వక్ర ధోరణి ప్రజలను ప్రధానంగా యువతను పెడదారి పట్టిస్తున్నాయనడంలో ఎంత మాత్రం సందేహం లేదు. యువత తీరు ఇలానే కొనసాగితే పసి మనసులు కూడా చెడిపోయే ప్రమాదం లేకపోలేదు. అందరం కలిసి కట్టుగా మత్తు పదార్థాలు అడుగులు వేయకుండా పిల్లల్ని మనం జాగ్రతగా కాపాడుకుందాం. మన బిడ్డలకు బంగారు భవిష్యత్తు ఇద్దాం.

### యువత చదువులో ఉన్నత స్థానానికి చేరుకోవాలి : కరకగూడెం ఎస్సై రాజేందర్



మత్తు పదార్థాలకి అలవాటుపడి మీ బంగారు జీవితాన్ని ఎవరు కూడా చేజేతులా నాశ నం చేసుకోవద్దు. మండలంలో ఉన్న యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, తమ చదువు పట్ల, తమ లక్ష్యాల కొరకు శ్రమించాలి. ఇప్పుడు మన యువత దేశం అభివృద్ధి లో పెట్టుబడులను పెంచడం కోసం బల మైన వాదనను వినిపించి కష్టపడి, ఇష్టపడి చదివి మంచి మార్కులు సా ధించి ఉన్నత స్థానానికి చేరుకోవాలి.

### క్రమశిక్షణ తప్పి యువత పెడదారిన పడుతున్నారు : నేతకాని విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు జిమ్మిడి ప్రకాష్



చిన్నతనంలోనే తల్లిదండ్రుల అతి గారభంతో మొదలయ్యే ఆలనా పాలన పెద్దయ్యే సరికి క్రమశిక్షణ తప్పి యువత పెడ దారిన పడుతున్నారు. యువత పెడ దారి పట్టడంలో తల్లిదండ్రుల పాత్ర తర్వాత అధిక పాత్ర ఈ రోజుల్లో సోషల్ మీడియా వలన జరుగుతుంది. చిన్న తనం నుండే పెద్దల పట్ల గౌ రవం, క్రమశిక్షణ, విలువలతో కూ డిన జీవన విధానాన్ని పిల్లలకు నేర్పిస్తే ఖచ్చితంగా యువత పెడదారి పట్టకుండా నివారించవచ్చు.

### యువత మంచి ఆలోచన సామర్థ్యాన్ని పెంచుకోవాలి : ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్



చదువు పట్ల ప్రేమ, చదువుకోవాలనే కోరిక, అమ్మానాన్నలకు మంచి పేరు ప్ర ఖ్యాతులు తెచ్చి పెట్టాలనే దృఢమైన సంకల్పం, ఆలోచన, శక్తి సామర్థ్యా లు సాధించాలని తపన, మంచి అలవాట్లు శారీరకంగా, మానసికంగా భావావేషాలకు లోను కాకుండా, కృత నిశ్చయంతో ముందుకు సాగితే ఇప్పుడున్న నేటి యువత దేశానికి కాబోయే రాజకీయ నేత. వారే ముందుకు నడపాలి. మన దేశ నూతన చ రిత్రను సమాజానికి భా వి భారత దేశ అభివృద్ధిలో కాబోయే నిజమైన వారసులు గా యువత నిలవాలని కోరుతున్నాను.

## ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించండి

**ప్రజాపక్షం/దమ్మపేట:** ప్రశ్నించే గొంతుక, నిత్యం ప్రజల సమస్యలపై పోరా డే వ్యక్తి ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని మాజీ యాదవ సంఘం అధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమ నాయ కులు, దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముళ్లపూడి వెంకటే శ్వరరావు విద్యావంతులను కోరారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలుపుకు సహకరించాలని ఆయన కోరారు. గత ప్రభుత్వంలో జరిగిన అరాచ కలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు నుంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించిన తీన్మార్ మల్లన్న ను కాంగ్రెస్ పార్టీ గుర్తించి, ఖమ్మం, నల్గొండ వరంగల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియ మించడం చాలా సంతోషకరమైన విషయం అని దీనిలో భాగంగానే ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఉన్న పట్టభద్రులను గుర్తించి ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త, సైనికుల పనిచేస్తూ తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఎమ్మెల్సీ ఓట్లు వేసి గెలిపించగలరని ప్రార్థించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి క్రియాశీలక పాత్ర పోషించిన సోషల్ మీడియా మిత్రులకు, పాత్రికేయ మిత్రుల తరుపున ఎమ్మెల్సీగా నిలబడుతున్న తీన్మార్ మల్లన్న భారీ మెజార్టీతో గెలిపించాలని , అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి పాత్రికేయ మిత్రులు అందరూ కలిసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

## ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి



**ప్రజాపక్షం/దమ్మపేట:** దమ్మపేట మండల కేంద్రంలో సిపిఐ ఎం పార్టీ కార్యాలయంలో గల సుందరయ్య భవనంలో అమర జీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. తొలుత సుందరయ్య చిత్రపటానికి జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్ రావు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్, జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ లక్ష్మీ నారాయణ, మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ సుందరయ్య జీవితం ఆదర్శప్రాయం అని, ధనిక కుటుంబంలో పుట్టినా జీవితాంతం కమ్యూనిస్టు ఆచరణతో ఉండటం ఆయన సొంతం కులం మతం లేని సమాజం కొరకు ఆచరణలో తన పేరు చివర ఉన్న రెడ్డి పదాన్ని తొలగించి సుందరయ్యగా పేరు పేరు తెచ్చుకున్నారన్నారని, సుందరయ్య జీవితాన్ని ఎన్ని పేజీలుగా రాసినా, ఎన్ని గంటలు చెప్పినా చాలదని, గొప్ప ఆదర్శవాది, ఆచరణవాది, నిజమైన మహానుభావుడని ఘనంగా నివాళులర్పించారు. ఈ ఈ కార్యక్రమంలో పిల్లి నాయుడు, కొప్పుల శ్రీనివాసరావు, చీకటి లక్ష్మీ నారాయణ, సిహెచ్ బ్రహ్మయ్య, ఎస్కే నభీ, ఎస్.కె నాగుల్ మీరా, నారపోగు అనిల్, కే జగపతిరావు, కౌలూరి రామ కృష్ణ , వెంకన్న బాబు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

**సుందరయ్యకు నివాళులర్పించిన జారే..**



అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆదివారం సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి లో పాల్గొని ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ సుందరయ్య ఏ ఆశయం కోసం, పేదల కోసం, కష్టజీవుల కోసం, కులాలు, మతాలు లేని సమాజం కోసం పనిచేశారని, వారి లాగా నేను కూడా ప్రజలకు సేవ చేస్తానని ఘనంగా నివాళులర్పించారు.

## బీటెక్ విద్యార్థి ఆకస్మిక మృతి



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండలం పుల్లయ్య బంజర గ్రామానికి చెందిన రాచబంటి మనోజ్ (23) పంజాబ్ రాష్ట్రంలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతూ ఆదివారం ఉదయం ఆకస్మిక మృతి చెందాడు. అతని తల్లిదండ్రులు రాచబంటి పుల్లయ్య కళావతి ల ఏకైక కుమారుడు మరణించడంతో గ్రామం శోక సముద్రంలో మునిగింది. వారి దుఃఖాన్ని ఎవరు ఆపలేకపోతున్నారు. ఎవరితరం కావట్లేదు. వారికి సానుభూతిగా పరిసర గ్రామాలైన కిష్టయ్య బంజర, లోకవరం, కల్లూరు తదితర గ్రామాలు తో పాటు బంధు మిత్రులు, స్నేహితులతో గ్రామం జన సందోహంగా మారింది. చేతికొచ్చిన కొడుకు చేజారిపోవడంతో దుఃఖాన్ని ఎవరు ఆపలేక పోతున్నారు. వారి కుటుంబాన్ని పరిసర గ్రామాల ప్రజలతోపాటు, పలు పార్టీ నాయకులు సందర్శించి భౌతిక దేహానికి నివాళులుఅర్పించి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు.

## సురేందర్‌రెడ్డిని కలిసిన మంత్రి తుమ్మల



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపి, మాజీ ఎంఎల్ఎ రామసహాయం సురేందర్‌రెడ్డిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదివారం హైదరాబాద్‌లోని సురేందర్‌రెడ్డి నివాసంలోమంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారిని మర్యాద పూర్వకంగా కలిశారు.

# తీన్మార్ మల్లన్న గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలి



**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా**

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో సిపిఐ,కాంగ్రెస్,మిత్రపక్షాలు బలపరిచిన అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కమ్యూనిస్టు, కాంగ్రెసె కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా పిలుపునిచ్చారు. ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఉమ్మడి సమావేశంలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టుగా ప్రజా సమస్యలు, పట్టభద్రుల సమస్యలు తెలిసిన మల్లన్న గెలుపు ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతో అవసరం అన్నారు. గతంలో పనిచేసిన ఎంఎల్‌సి ప్రజలకు చేసిందేమీ లేదని, గెలిచిన తర్వాత ముఖం చాటేసి వారి నాయకునికి ఊడిగం చేశారని విమర్శించారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిస్తే వరుస విజయాలు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, నాగ సీతారాములు, చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల చంద్రశేఖర్, ఆళ్ల మురళి, తూము చౌదరి, వాసిరెడ్డి మురళీ, లక్ష్మీ ప్రసన్న, త్రివేది, బాలశౌరి, కోనేరు చిన్ని, భూక్య ధస్రు, చక్కుల రాములు, మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, భూక్య శ్రీనివాస్, యూసుఫ్, పిడుగు శ్రీనివాస్, గెద్దాడు నగేష్, రత్నకుమారి, బోయిన విజయ్‌కుమార్, పి. సత్యనారాయణ చారి తదితరులు పాల్గొన్నారు.

# బస్సు భవన్ ముట్టడిని జయప్రదం చేయండి



**ఖమ్మంలో ఎంప్లాయీస్ యూనియన్ కరపత్ర ప్రచారం**

**ప్రజాపక్షం/ఖమ్మం :** ఆర్టిసిని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ పూర్తి కాలేదని ప్రభుత్వం వెంటనే విలీనానికి సంబంధించి అపాయింట్‌మెంట్ తేదీని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఆర్టిసి ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 21న జరిగే బస్సు భవన్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆర్టిసి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఖమ్మం ఆర్టిసి బస్టాండ్‌లో ముట్టడిన జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను కార్మికులకు పంచుతూ ఆందోళనలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ 2013 ఆర్‌పిఎస్‌కు సంబంధించిన 50 శాతం బాండ్ డబ్బులను కేవలం డ్రైవర్ ఉద్యోగులకు మాత్రమే చెల్లించారని మిగిలిన కార్మికులకు కూడా వెంటనే చెల్లించాలని అప్పారావు డిమాండ్ చేశారు. ఉద్యోగులను విభజించు పాలించు అనే రీతిలో యాజమాన్యం వ్యవహరిస్తుందని ఈ వైఖరిని మార్చుకోవాలని ఆయన కోరారు. కార్మికుల వేతనాలను ఒకటిన చెల్లించాలని 2017 ఆర్‌పిఎస్‌కు సంబంధించిన వేతన సవరణ చేసి మిగిలిన అలవెన్సులను పట్టించుకోకపోవడం పట్ల ఎంప్లాయీస్ యూనియన్ నిరసన వ్యక్తం చేస్తుందని వచ్చే నెల వేతనంతో అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో అకారణంగా సస్పెండ్ అయిన లేదా రిమూవ్ అయిన ఉద్యోగుల కేసులను పరిశీలించి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని అప్పారావు కోరారు. మహాలక్ష్మి పథకం కారణంగా ఆర్టిసి సిబ్బంది పై పని భారం పెరిగిందని ప్రతి బస్సులో 100కు మించి ప్రయాణికులు ఉంటున్నారని వెంటనే డ్రైవర్, కండక్టర్, మెకానిక్ సహా సిబ్బంది నియమాకాలు చేపట్టాలని కోరారు. బకాయిలను విడుదల చేయాలని రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న కార్మికుల దరఖాస్తులను పరిశీలించి మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ డిమాండ్లపై 21న మూడు గంటలకు బస్సు భవనం ముట్టడి జరుగుతుందని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయీస్ యూనియన్ రీజియన్ కార్యదర్శి పిల్లి రమేష్, డిపో అధ్యక్ష, కార్యదర్శులు జగన్నాథం, బుచ్చిబాబు, కోశాధికారి దామాల లాజర్, డిపో నాయకులు గోవర్ధన్, ప్రదీప్ కుమార్, చెన్నారెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు ఎగుమతుల్లో స్థానికతపై లొల్లి

**-సత్తుపల్లిలో లారీ యజమానుల ఆందోళన**
**-మణుగూరు లారీ ఓనర్స్ సంఘీభావం**



**ప్రజాపక్షం/ఖమ్మం/ మణుగూరు :** బొగ్గు ఎగుమతికి సంబంధించి స్థానికతపై లొల్లి జరుగుతుంది. స్థానిక లారీలకు బొగ్గు లోడింగ్ కేటాయించకుండా సింగరేణి యాజమాన్యం వ్యవహరిస్తుందని రోడ్డు మార్గాన బొగ్గును తరలించడం నిలిపివేసే విధానాన్ని ఉపసంహరించుకోవాలని సత్తుపల్లి లారీ యజమానుల సంఘం ఆందోళన చేపట్టిన విషయం విధితమే. సత్తుపల్లి లారీ యజమానుల ఆందోళనకు మణుగూరు లారీ యజమానుల సంఘం పూర్తి మద్దతు ప్రకటించింది. బొగ్గు గనుల ఏర్పాటు సమయంలో సింగరేణి యాజమాన్యం ఇచ్చిన హామీ ఇప్పుడు అమలు చేయాలని కానీ లారీలకు లోడు చేయకుండా ఇబ్బంది పెట్టడం సరికాదని మణుగూరు లారీ ఓనర్స్ అసోసియేషన్ తెలిపింది. సత్తుపల్లి లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సింగరేణి యాజమాన్యం తీరు మార్చుకోక పోతే ఆందోళన చేపడుతుందని హెచ్చరించారు. సత్తుపల్లిలో తక్షణం స్థానిక లారీలకు బొగ్గును సరఫరా చేసే అవకాశం కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మిడిదొడ్ల నాగేశ్వరరావు, శ్రీను, వెంకన్నబాబు, లాలు, తాతబ్బాయి, అంజయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచితం సరే.. మరి బస్సు సౌకర్యం ఏది...!?

**ప్రజాపక్షం/కారేపల్లి:** సింగరేణి మండలం కమ్మం జిల్లాలోనే అత్యధిక గ్రామపంచాయతీలు ఉన్న మండలం. అంతేకాదు విస్తీర్ణంలో కూడా సింగరేణి మండలం అతి పెద్ద మండలం. ఇంకా చెప్పాలంటే సింగరేణి మండలం పూర్తిగా గిరిజన మండలం. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే... సింగరేణి మండల కేంద్రం నుండి ఖమ్మంకు 33 కిలోమీటర్ల దూరం ఉంటే సింగరేణి మండలంలో చివరగా ఉన్న గ్రామపంచాయతే సింగరేణి మండల కేంద్రం కారేపల్లికి కనీసం 35 కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఇక విషయానికొస్తే...తెలంగాణ రాష్ట్రంలో కొలువుదీరిన నూతన ప్రభుత్వం తాను ఇచ్చిన 6 గ్యారంటీల్లో భాగంగా మొట్టమొదటిగా ఈ రోజు నుండి ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించింది. ఈ విషయంపై మండలవ్యాప్తంగా మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా సింగరేణి మండలంలో 41 గ్రామపంచాయతీలు కూడా పూర్తిస్థాయిలో బస్సు సౌకర్యం లేదు. అలాగే మిగతా గ్రామపంచాయతీలకు అసలు ఆర్‌టిసి బస్సు సౌకర్యమే లేదు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం సింగరేణి మండలంలోని పలు గ్రామాలకు అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సింగరేణి మండలంలో బస్సు సౌకర్యం లేని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# కేటిఆర్ పర్యటనను విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** పట్టభద్రుల ఎంఎల్‌సి ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఖమ్మంలో జరిగే బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటి రామారావు పర్యటనను విజయవంతం చేయాలని ఉప ఎన్నికల ఖమ్మం నియోజక వర్గ ఇంచార్జి ఆర్‌జెసి కృష్ణ తెలిపారు. ఆదివారం ఎస్‌బిఐటి కళాశాల ప్రాంగణంలో జరిగిన సమావేశంలో ఇంచార్జి ఆర్‌జెసి కృష్ణ, నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, సుడా మాజీ ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్ మాట్లాడుతూ వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎంఎల్‌సి ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మంలో జరిగే సమావేశంలో బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పాల్గొంటారని తెలిపారు. సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు ఎస్‌బిఐటి కళాశాల ప్రాంగణంలో పట్టభద్రులతో జరిగే సమావేశంలో కేటిఆర్ పాల్గొని మాట్లాడతారని తెలిపారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంఎల్‌సి తాతా మధు, ఎంపిలు నామ నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఇతర ప్రజాప్రతినిధులు హాజరవుతారని వారు తెలిపారు. ఎంఎల్‌సి ఉప ఎన్నికల్లో బిఆర్‌ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విద్యావంతులు ఏనుగుల రాకేష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.

# పంచాయితీ ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా



**ప్రజాపక్షం/ములకలపల్లి :** మోగరాల గుప్ప గ్రామంలో డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో గత నెల రోజుల నుంచి మంచినీళ్ళ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. బోర్ నుండి వాటర్ రావల్లేదు. మిషన్ భగీరథ పైప్ లైన్ కలెక్షన్ లేదు. పంచాయితీ ట్యాంకర్‌తో ఒక రోజు నీళ్ళు పోస్తే మరొక రోజు పోయల్లేదు. నీళ్ళ లేక కాలనీ ప్రజలు ఇబ్బందులు అనేక అవస్థలు పడుతున్నారు. కాలనీలో మొత్తం 26 కుటుంబాలు నివసిస్తున్నాయి. కాలనీ ప్రజలు సొంత డబ్బులు ఖర్చు చేసి బోర్ పిచికారి చేయించిన బోర్ నుండి నీళ్ల రావట్లేదు. కాలనీ పెద్ద మనిషి కీసరి బాబురావు, ఇర్ప వీరభద్రం, కొరసా రాంబాబు, గుండి చినబాబు, కీసర ప్రసాద్, మడకం వినోద్, పొట్టా రమేష్, కొరసా నరసింహారావులు మంచినీళ్ల సక్రమంగా ఇవ్వాలని కోరారు.

# కర్రసాములు గురుదేవ విద్యార్థులకు పథకాలు




**ప్రజాపక్షం/చర్ల :** వరల్డ్ యూనియన్ సిలంబం(కర్రసాము) ఫెడరేషన్ విజయవాడలో ఈ నెల 17 నుండి 19వ తేది వరుక నిర్వహించిన పోటీల్లో స్థానిక గురుదేవ విద్యార్థులు ప్రతిభ కనబరిచి పథకాలు సాధించారు. సింగిల్ స్టిక్ విభాగంలో సిహెచ్ దేవి భ్యవ్యశ్రీ , ఎం సత్య నందిత, ఎస్‌కె తహీర ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పథకాలు కైవసం చేసుకున్నారు. అదే విధంగా టి సాహితి, బి మాధురి ఇత్తడి పథకాలు సాధించారు. మామిడి హారిక ఆధ్వర్యంలో ఏడాది పాటు పిఇటి రాజ్ కుమార్ , సుధాకర్ సహకారంతో విద్యార్థులు శిక్షణ పొందారు. కర్రసాములో చక్కటి ప్రతిభ కనబరిచి పాఠశాలతో పాటు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తెచ్చిన విద్యార్థినీ విద్యార్థులతో పాటు శిక్షకులను ప్రధానోపాధ్యాయులు హెచ్‌జివి ప్రసాద్, అకడమికి కో ఆర్డినేటర్ సుబ్రహ్మణ్యం, ఎంఇఓ జుంకీలాల్ తో పలువురు అభినందించారు.

# తారు జారి రోడ్డుపై ఏర్పడిన దిబ్బలు

**- ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు**



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మండలం రంగంబంజర నుండి మిట్టపల్లి వరకు రోడ్డుపై తారు కరిగిపోయి దిబ్బలుగా ఏర్పడి ప్రమాదకరంగా మారాయి. రోడ్డు తారు కరిగి దిబ్బలుగా ఏర్పడటం వలన వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. శనివారం రంగంబంజర వద్ద రోడ్డుపై ఏర్పడ్డ జారుడు దిబ్బలు వల్ల జరిగిన రోడ్డు ప్రమాదంలో చిన్నారికి గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఇలా రోజుకో ప్రమాదం ఈ రోడ్డుపై జరుగుతుందని, ఆర్అండ్‌బి అధికారులు జోక్యం చేసుకుని రోడ్డుపై తారు జారి ఏర్పడుతున్న దిబ్బలను తొలగించి ప్రమాదాలు జరుగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# రాకేష్‌రెడ్డి గెలుపు పట్ట భద్రుల భవిష్యత్తుకు అవసరం




**ప్రజాపక్షం/భద్రాచలం :** బిఆర్‌ఎస్ బలపరిచిన ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రులు ఎంఎల్‌సి అభ్యర్థి రాకేష్ రెడ్డి గెలుపు పట్టభద్రుల భవిష్యత్‌కు ఎంతో అవసరమని, ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో ప్రథమ ప్రాధాన్యత ఓటు వేయాలని బిఆర్‌ఎస్ పట్టణ నాయకులు ఆకోజ్ సునీల్ కుమార్ అన్నారు. ఆదివారం బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టభద్రుల సమస్యలు కోకొల్లలుగా ఉన్నాయని, అవి పరిష్కారానికి నోచుకోవాలంటే మేధావి అవసరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో రమాదేవి, శివ, గణేష్, డానియేల్, రామకృష్ణ, మరియమ్మ, సతీష్, శేఖర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీకి తలనొప్పిగా డంపింగ్ యార్డ్ సమస్య

-వాహనాలు పోవడానికి ఇబ్బందికరంగా మారిన వాగు
-ఎక్కడబడితే అక్కడ వ్యర్థాలు డంపింగ్






ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీకి డంపింగ్‌యార్డ్ సమ్య పెద్ద తలనొప్పిగా మారింది. మున్సిపాలిటీలో వ్యర్థ పదార్థాలను తీసుకెళ్లి డంపింగ్ చేయడానికి తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. డంపింగ్ యార్డ్‌కు తల్లాడ మండలం రెడ్డిగూడెం రెవిన్యూలో వైరా నది ప్రక్కన స్థలాన్ని కేటాయించారు. కాని ఆ స్థలంలో వ్యర్థ పదార్థాలను డంపింగ్ చేయాలంటే వాహనాలు ఇబ్బంది పడుతూ పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. సరైన మార్గం లేక వాహనాలు పోవడానికి సక్రమంగా రోడ్డు లేక అటు వ్యర్థ పదార్థాల వాహనాల డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన మున్సిపాల్ కమీషనర్ సిహెచ్.వేణు డంపింగ్‌యార్డ్‌కు పోయేందుకు వాగులో జెసిబి సాయంతో మార్గాలు ఏర్పాటు చేశారు. కాని అయినా కూడా మున్సిపాలిటీ వాహనాలకు ఇబ్బంది తప్పడం లేదు. దీంతో వాహనాలు అక్కడికి పోవడానికి ఇబ్బందితో వైరా నది పరిసరాల ప్రాంతంలో డంపింగ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. వాహనాలకు ఎక్కడ అనుకూలంగా ఉంటే అక్కడ డంపింగ్ చేయడంతో దుర్వాసనలు సైతం వస్తున్నాయి. మున్సిపాలిటీలో డంపింగ్ యార్డ్‌కి కేటాయించిన స్థలం వర్షాలు వస్తే అసలు వాగులో పోలేని పరిస్థితి. అలాంటి స్థలాన్ని కేటాయించడం కేవలం కంటిచూపు చర్యలుగా ప్రజలు భావిస్తున్నారు. ఎందుకంటే వైరా మున్సిపాలిటీలోని చెత్త వ్యర్థపదార్థాలను తల్లాడ మండలంలోని రెడ్డిగూడెం రెవిన్యూలోకి పంపించడం అంటే ఆశా మాసి కాదు. ఇటు మున్సిపాల్ సిబ్బందికి అటు అధికారులకు పెద్ద తలనొప్పిగా వైరా మున్సిపాల్ డంపింగ్ స్థలం ఎంపిక చేయలేదని ఆరోపలు లేకపోలేదు. ఆ డంపింగ్ యార్డ్‌కు వెళ్లాలి అంటే వాగులు రెండు చోట్లు దాటాలి. ఆ వాగుల్లో వెళ్లాలి అంటే వాహనాలు పోవడానికి చాలా ఇబ్బందికరంగా మారింది. చిన్నపాటి వర్షాలు పడితే వైరా నదిలో నుంచి డంపింగ్ యార్డ్‌కి పోవడం సాధ్యపడని పని. అదేవిధంగా వర్షాలు విపరీతంగా పడిన వైరా నది అలుగు పారితే అసలు వాహనాలే పోలేని పరిస్థితి. దీంతో కొన్ని సందర్భాల్లో గత్యంతరం లేని పరిస్థితిలో వైరా నది బ్రిడ్జి వద్ద కూడా వ్యర్థాలు డంపింగ్ చేస్తున్న సందర్భాలు లేకపోలేదు. ఎందుకంటే వైరా మున్సిపాలిటీని వేధిస్తున్న అతి పెద్ద సమస్య డంపింగ్ యార్డ్. జిల్లా అధికారులు ఒక్కసారి వైరా మున్సిపాలిటీకి సంబంధించిన డంపింగ్‌యార్డ్‌పై దృష్టి పెట్టి ఆ డంపింగ్ యార్డ్‌కి వెళ్లాలంటే ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అనే దానిని కూడా దృష్టిలో పెట్టుకోవాలి. తర్వాత మున్సిపాలిటీకి ఎలాంటి డంపింగ్ సమస్య లేకుండా ఉండే స్థలాన్ని ఎంపిక చేసి వాహనాలు పోయేందుకు వీలుగా ఉండే స్థలాన్ని ఎంపిక చేస్తే చాలా మంచిగా ఉంటుంది. డంపింగ్ సమస్య తీరుతుందని ప్రజలు తెలుపుతున్నారు.

# 24 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



ప్రజాపక్షం/వైరా: వైరా మండలం కెజి సిరిపురంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999–2000 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకొని ఉన్నత విద్య కోసం పలు ప్రాంతాలు వెళ్లిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. 24 సంవత్సరాల తర్వాత తిరిగి చదువుకున్న పాఠశాలలో కలుసుకున్న విద్యార్థుల సంతోషం చెప్పలేనిది. నాటి తీపి జ్ఞాపకాలను ఒకరికొకరు పంచుకున్నారు. అంతటితో ఆగకుండా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. తమ ఎదుగుదలకు కారణమైన గురువుల సేవలను గుర్తు చేసుకున్నారు. ఒక్కొక్కరు పలు ప్రాంతాల్లో తమ స్థితిగతులను ఒకరికొకరు తెలుపుకున్నారు. ఎన్ని సంవత్సరాలుగా ఒకరికొకరు కలవకుండా ఉన్నతమ అందరి కలయిక ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఈ కలయికకు కారణమైన శివ, ఉద్దండు తమ ఆనందాలను పంచుకున్నారు.మంచి చెడు మాట్లాడుకునే ఒక గొప్ప ఆత్మీయ కలయిక అనుభూతులను పంచిందని, ఈ సందర్భంగా మిత్రులు షేక్ సైదులు, మారిస్, లక్ష్మణ్, వెంకటేశ్వరరావులు అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.శ్రీనివాసరావు, జగన్మోహనాచార్యులు, బివి.శర్మ, ఆర్.రమేష్, పావని, శైలజ, అయినాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా చింతలపూడి వెంకటేశ్వరరావు



ప్రజాపక్షం/వైరా: వైరా నూతన అధ్యక్షులుగా చింతలపూడి వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు. క్లబ్ అధ్యక్షుడు పెనుగొండ ఉపేంద్రరావు అధ్యక్షతన స్థానిక బాలాజి టవర్స్ నందు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో లయన్ ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లయన్ స్టిక్ సంవత్సరానికి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులుగా చింతలపూడి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా కొల్ల రాంబాబు, కార్యదర్శిగా అబ్బూరి రమేష్, కోశాధికారిగా మరికంటి రాంగోపాల్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లయన్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ క్లబ్ యొక్క సేవా కార్యక్రమాల ద్వారా మరింత పేరు తీసుకొని రావాలని అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందేలా కృషి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ యు.శ్యామ్ బాబు, రీజన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, కొల్ల రాంబాబు, చింతనిప్పు వెంకటయ్య, మాదినేని సునీత, వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, నూకల ప్రసాద్, నూకల వాసు, రాయపూడి వెంకటేష్, చెరుకూరి శ్రీనివాసరావు, దావులూరి నాగేశ్వరరావు, పులి కృష్ణార్జున్‌రావు, రంగా రమేష్, సంగిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పట్టభద్రులు మల్లన్నని గెలిపించాలి : పొదెం




ప్రజాపక్షం/భద్రాచలం : విద్యావంతుడు, మేధావి, చురుకైన వ్యక్తి తీన్మార్ మల్లన్నకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేయాలని అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య, ఎంఎల్‌ఏ డా.తెల్లం వెంకట్రావు అన్నారు. కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మల్లన్నను గెలిపించుకోవడం ద్వారా పట్టభద్రులు తమ వాణిని శాసన మండలిలో వినిపించుకోవచ్చని, తద్వారా సమస్యలు పరిష్కారానికి సాధ్యమవుతుందన్నారు. పట్టభద్రుల ఆకాంక్ష తెలిసిన వ్యక్తి మల్లన్న గెలుపు ఎంతో అవసరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నల్లపు దుర్గాప్రసాద్, పరిమి శ్రీనివాసరావు, వినీల్, విజయభాస్కర్ రెడ్డి, హుస్సేన్, జనార్ధన్, చింతిర్యాల రవికుమార్, రౌతు నర్సింహారావు, తమ్మల్ల వెంకటేశ్వరరావు, అడబాల వెంకటేశ్వరరావు, ఆదినారాయణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్క్ ఫలితాల్లో న్యూవిజన్ ఆలిండియా నెంబర్‌వన్



ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : బిఆర్క్ ఫలితాల్లో ఖమ్మం నగరంలోని న్యూవిజన్ జూనియర్ కళాశాల విద్యార్థి ఆలిండియా నెంబర్ వన్ ర్యాంకు సాధించినట్లు న్యూవిజన్ కళాశాల ఛైర్మన్ సిహెచ్‌జికె ప్రసాద్ తెలిపారు. కళాశాలకు చెందిన బి. ప్రభంజన్ జాదవ్ 1, కె. వర్షిత్ 13, డి. మురళికృష్ణ 28, జి. శ్రీరాం 41, జి. మహోస్వి 48 వ ర్యాంకు సాధించి తెలంగాణ రాష్ట్రంలో ఏ ఇతర జిల్లాల విద్యార్థులు సాధించని అద్భుత విజయాన్ని న్యూవిజన్ విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. ఇంజనీరింగ్, అగ్రికల్చర్ విభాగం నుండి 550 మంది పరీక్షకు హాజరు కాగా 10వేల లోపు 86 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. జెఈఈ మెయిన్స్ ఫలితాలలో ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 395వ ర్యాంకు సాధించినట్లు ఆయన తెలిపారు. రాబోయే నీట్ అడ్వాన్స్ ఫలితాల్లో కూడా తమ కళాశాల విద్యార్థులు అద్భుత ర్యాంకులు సాధిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఛైర్మన్ సిహెచ్‌జికె ప్రసాద్, డైరెక్టర్ గోపిచంద్, అకాడమిక్ డైరెక్టర్ కార్తిక్ తదితరులు అభినందించారు.

# తీన్మార్ మల్లన్నను గెలిపించండి



ప్రజాపక్షం/వైరా: ఈ నెల27న జరిగే ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు ఫనితి సైదులు అన్నారు. ఈ సందర్భంగా ఫణితి సైదులు మాట్లాడుతూ పట్టభద్రులు ప్రతిఒక్కరూ బ్యాలెట్ పేపర్‌లో రెండో నెంబర్‌లో ఉన్న తీన్మార్ మల్లన్నకు మొదటి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఇప్పటికే బిఆర్‌ఎస్‌కు నిరుద్యోగులు శాసనసభ ఎన్నికల్లో తగిన బుద్ది చెప్పారని, అదేవిధంగా ఈనెల27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించి బిఆర్‌ఎస్, బిజెపిలకు బుద్ది చెప్పాలని ఫనితి సైదులు అన్నారు.

# నిరంతరం ప్రజల కోసమే శ్రమించిన సుందరయ్య



ప్రజాపక్షం/వైరా: దక్షిణ భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటయోధుడు అమరజీవవి పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని సిపిఎం వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బోడేపూడి భవనంలో చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన జరిగింది. ముందుగా సుందరయ్య చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ నేటి పాలకులకు సుందరయ్య ఆదర్శంగా అన్నారు. సొంత స్వార్థం లేకుండా తన జీవితాంతం ప్రజలకు అంకితం చేసిన మహానీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, బొంతు సమత, మల్లెంపాటి రామారావు, పైడిపల్లి సాంబశివరావు, కొంగర సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కేటిఆర్ పర్యటన జయప్రదం చేయాలి



ప్రజాపక్షం/చింతకాని : భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు కేటిఆర్ సోమవారం ఖమ్మం నగరంలో పాల్గొనే సమావేశాన్ని జయప్రదంచేయాలని బారాస మండల అధ్యక్షులు పెండ్యాల పుల్లయ్య గ్రాడ్యూట్ ఓటర్లను కోరారు. ఆదివారం చింతకాని మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాసనమండలికి నల్లగొండ, ఖమ్మం వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం నుండి జరుగుతున్న ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కేటిఆర్ విచేస్తున్నారని తెలిపారు. ఈ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ అభ్యర్థిగా విద్యావంతులు ఏనుగుల రాకేష్‌రెడ్డి పోటీ చేస్తున్నారని, వారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం సాయంత్రం 4గంటలకు ఖమ్మంలోని ఎస్బిఐటి కాలేజి ప్రాంగణంలో జరిగే సమావేశానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎమెల్సీ తాతా మధు, ఎంపిలు నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొంటారని, అధిక సంఖ్యలో బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, పట్టభధ్రులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపిపి గురజాల హన్మంతరావు, నాయకులు వంకాయలపాటి వెంకట్ లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.